క్లుప్తంగా

జాతీయ సదస్సుకు విద్యార్థి ఎంపిక



చౌటుప్పల్ : గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్‌లో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు మండల పరిధిలోని జైకేసారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బోదాసు విఘ్నేష్ ఎంపికయ్యాడు. డిసెంబర్ 31న ప్రారంభం కానున్న ఈ సదస్సు ఈనెల 08 వరకు కొనసాగనుంది. ఈ సదస్సులో జాతీయ సమైక్యత, సాంస్కృతిక వికాసం, భారత రాజ్యాంగం, జాతీయ భద్రత, మెడిటేషన్ వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మొత్తంగా 10 మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో విఘ్నేష్ ఒకరిగా ఉన్నాడు. సదస్సుకు ఎంపికైన విఘ్నేష్‌ను గ్రామ సర్పంచ్ కొర్పూరి సైదులు, ఎంపీటీసీ మండుల శ్రీశైలం, ఉపసర్పంచ్ పద్మయాదగిరి, ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రావులు అభినందించారు.

సైబర్ నేరాలపై అవగాహన

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు పోలీసు కళాజాతా బృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాజాతా బృందం జోన్ ఇన్‌చార్జ్ బల్ల కృష్ణ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్‌కు, మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దన్నారు. సైబర్ నేరాలతో మోసపోతే వెంటనే 1930కు డయల్ చేయాలన్నారు. ప్రేమ పేరుతో వేధిస్తే ఫోక్స్ చట్టం ప్రకారం శిక్షణ త్వరగా అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ రంగరాజన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయిలయ్యకు సన్మానం

ఆత్మకూరు(ఎం) : సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ఉత్తమ పుత్రుడుగా ఇటీవల హోంమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న గుండెగాని అయిలయ్యను మండల కేంద్రంలో శ్రీరామలింగేశ్వర నాట్యమండలి ఆధ్వర్యంలో సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు పంజాల నర్సయ్య, నాయకులు పంజాల అయిలయ్య, పోతగాని మల్లేశం గౌడ్, జహంగీర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లికి వినతి



దయాకర్‌రావును సన్మానిస్తున్న చేనేత నాయకులు

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును శనివారం హైదరాబాద్‌లో టీఆర్‌ఎస్ చేనేత సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అంకం పాండు ఆధ్వర్యంలో కలిశారు. ప్రతి సోమవారం మంత్రులతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులు చేనేత వస్త్రాలు ధరించేలా చొరవ చూపాలని, తద్వారా చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు రమేశ్, రామచంద్రం, బాలరాజు పాల్గొన్నారు.

ప్లంబర్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



ముత్యాలు యాదవ్, అధ్యక్షుడు

యాదగిరిగుట్ట : పట్టణంలో శనివారం ప్లంబర్ల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా శెట్టిముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కోట జహంగీర్, ఉపాధ్యక్షులు బి.రాజు, కోశాధికారి గిద్దె అఖిల్, గౌరవ అధ్యక్షుడు రాంరెడ్డి, సలహాదారులు పూర్ణచందర్, కార్యదర్శి కోట నరేశ్, కార్యవర్గ సభ్యులు వాసం మహేశ్, బాలసిద్దులు, కోట శివ, ఆగేష్‌యాదవ్, భాస్కర్, బీమగాని భాస్కర్, సభ్యులు వెంకటరెడ్డి, పరుశురాం, నవీన్‌కుమార్, గోపి కనకరాజు, వేణు, జహంగీర్, శ్రావణ్ ఎన్నికయ్యారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి ప్రత్యేక పూజలు చేశారు. మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు, ఆలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, డాక్టర్ సుమన్ కళ్యాణ్, ముప్పిడి సైదులు, తిరుపతి రవీందర్, నల్ల నరేందర్‌రెడ్డి, లందగిరి భీమయ్య, చెరుకు లింగస్వామి, జానిబాబు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, చింతల సాయిలు, తూర్పాటి శంకర్, భాస్కర్, అంజనేయులు, పెద్దగోని రమేష్ పాల్గొన్నారు.

నూతనోత్సాహం



భువనగిరిలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న యువత



భువనగిరిలో కేకులు కొనుగోలు చేస్తున్న యువత



భువనగిరిలో రంగులు కొనుగోలు చేస్తున్న యువత



యాదగిరిగుట్ట : గౌతమి స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్



గుండాల : అంగన్‌వాడీలో..

చట్టం దృష్టిలో అందరూ సమానులే

రామన్నపేట : చట్టం దృష్టిలో అందరూ సమానులేనని తహసీల్దార్ వి. ఆంజనేయులు తెలిపారు. శనివారం మండలంలోని బోగారంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ అంతటి పద్మారమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి దళితబంధు పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య యాదవ్, మేడి వినోద యాదయ్య, మేడి సుమన్, మేడి రామలింగం పాల్గొన్నారు.

వలిగొండ : హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ గణేశ్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని లింగరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ సభలో వివిధ శాఖల మండల అధికారులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ్డుపల్లి ఉమా కృష్ణ, వినోద్ రెడ్డి, పరుశురాం, రాజేష్ , సునీల్,రేణుక, దళిత సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్‌కవిటీ మెంబర్ దాసరి తిరుమలేశ్ అన్నారు. శనివారం మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడారు. తహసీల్దార్ షేక్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గిర్దావర్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ, ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ పి.వెంకన్న, వీఆర్‌ఏ సూరారం యాదయ్య, గ్రామ పెద్దలు గిరగాని శ్రీను, కురుమేటి సైదులు, బండి రాజు, కురుమేటి నవీన్, కె.యాదయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న తహసీల్దార్, సర్పంచ్

క్రీడలతో పోటీతత్వం పెరుగుతుంది

- మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

చౌటుప్పల్ : క్రీడలతో పోటీతత్వం పెరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ఎంఎంఆర్ కళాశాలలో జేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చౌటుప్పల్ ప్రీమియర్ లీగ్–02 క్రికెట్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గెలుపోటములను సహజంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్ ఆలె నాగరాజు, ఫౌండేషన్ చైర్మన్ జొర్రీగల జ్ఞానేష్, దండ అరుణ్‌కుమార్, బత్తుల విప్లవ్‌కుమార్, గుండెబోయిన వేణు, తదితరులు ఉన్నారు.



టాస్ వేస్తున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతినెలా 5వ తేదీలోపు వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు కుక్క బాలయ్య, కార్మికులు హరికృష్ణ, గిరిబాబు, శంకర్, ముత్తమ్మ, పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



మోటకొండూరులో అరెస్టయిన యువజన కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా శనివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా మోత్కూరు యూత్ కాంగ్రెస్ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. అరెస్టు అయిన వారిలో మందుల సురేష్, పాలోజు శేఖరాచారి, గొలుసుల నర్సింహ్మలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతను మోసం చేయడానికే కేసీఆర్ కుట్ర పన్నుతున్నారన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా లాంగ్ జంప్ 4మీటర్లు, ఎత్తు కొలిచే పద్ధతిలో డిజిటల్ మిషన్ విధానాన్ని తెచ్చి యువతను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.

మోటకొండూర్ : పోలీస్ ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడికి వెళ్లకుండా మండల కేంద్రంలోని యువజన కాంగ్రెస్ నాయకులకు పోలీసులు శనివారం ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో గడ్డం వెంకటేష్, భూమండ్ల బంగారి, శ్రీనివాస్, వట్టిపల్లి మధు, కాంబోజు పరుశరాములు పాల్గొన్నారు.

వలిగొండ : తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూమెంట్ బోర్డ్ నియామకాల్లో అవకతవకలు జరుగుతున్నాయని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రగతి భవన్ ముట్టడికి స్థానిక నాయకులు వెళ్లకుండా పోలీసులు అరెస్ట్ చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన వరుణ్ గౌడ్, కొండూరు సాయి గౌడ్, సయ్యద్ బాబా, నాగేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి రూ.లక్ష విరాళం



చెక్కు అందజేస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

చౌటుప్పల్ : శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి తన జన్మదిన వేడుకలను శనివారం పట్టణ కేంద్రంలోని అమ్మ నాన్న అనాథాశ్రమంలో జరుపుకున్నారు. అనాథల నడుమ కేక్ కట్ చేశారు. తనవంతుగా అనాథాశ్రమానికి రూ.లక్ష విరాళాన్ని ప్రకటించి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాకులు మంచికంటి భాస్కర్‌గుప్త, డాకోజి లక్ష్మీనారాయణ, చెవగోని వెంకటేశం, గోశిక నరేందర్, వెంకన్న, బొబ్బిళ్ల శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

రామన్నపేట : నకిరేకల్‌ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం గ్రామంలోని పదోవార్డులో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయనవెంట వార్డుసభ్యుడు ఎడ్ల సంజీవరెడ్డి, గోశిక కొండల్‌రెడ్డి, నర్సిరెడ్డి, వరికుప్పల కాశీరాం, ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, అవనగంటి స్వామి, పజ్జూరి వెంకట్‌రెడ్డి, కసుతాల క్రిష్టారెడ్డి ఉన్నారు.



డ్రెయినేజీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభ

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని సర్వేల్ గ్రామంలో 64డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభ నిర్వహించారు. 64 ఇళ్లకు గాను 221 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని పరిశీలన చేసి 114మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. ఇంకా అర్హత ఉన్న వారు ఉంటే దరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజులు గడువు ఇచ్చారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి తర్వాత లబ్ధిదారులు ఎంపికపై మరో గ్రామ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచ్ కట్టెల భిక్షపతి, ఎంపీటీసీ సభ్యుడు ఈసం యాదయ్య, మండల ప్రత్యేకధికారి మన్యానాయక్, ఎంపీడీవో రాములు, తహసిల్దార్ శ్రీనివాస్‌రాజు, ఆర్‌ఐ నగేష్, కవిత పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి మన్యానాయక్

బైరి నరేశ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆందోళన



యాదగిరిగుట్టలో నిరసన తెలుపుతున్న భజరంగ్ దళ్, వీహెచ్‌పీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేశ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో భజరంగ్‌దళ్, అయ్యప్పమాలధారులు నిరసనలు తెలిపారు. యాదగిరిగుట్ట, బీబీనగర్‌లో నరేశ్ దిష్టిబొమ్మను వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. రాజపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బొమ్మలరామారంలో అయ్యప్పభక్త బృందం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై అయ్యప్పమాలధారులు రాస్తారోకో చేశారు. రామన్నపేటలో చిట్యాల– భువనగిరిరహదారిపై మాలధారులు రాస్తారోకో చేశారు.

పీఏసీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : స్థానిక పీఏసీఎస్ కార్యవర్గ సమావేశం శనివారం పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు చింతల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆదాయ వ్యయాలను ఆమోదించారు. మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో ఎంఎస్‌సీ పథకం కింద 500 మెట్రిక్ టన్నుల గోదామును నిర్మించాలని తీర్మానించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చెన్నగోని అంజయ్య గౌడ్, సీఈవో ఎరుకల రమేష్, డైరెక్టర్‌లు నర్సిరెడ్డి, రూపమ్మ, కృష్ణ, వెంకటేశం, శ్రీశైలం, పద్మ, సాయిలు, శశిధర్‌రెడ్డి, సూరి, బాలరాజు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్

సంక్షిప్త సమాచారం

అజంతా పరిశ్రమ మూసివేత

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోని అజంతా కెమికల్ పరిశ్రమను మూసివేస్తూ పొల్యూషన్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం అధికారులు పరిశ్రమను మూసివేయాలంటూ పరిశ్రమ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. పరిశ్రమకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తూ విద్యుత్ అధికారులు నోటీసులు అందజేశారు.

ఆర్డీఓకు వినతి

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా ఉన్న ప్రమాదకర కోనోకార్పస్ చెట్లను తొలగించాలని సామాజిక కార్యకర్త చెరుకు శివ శనివారం ఆర్డీఓ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈనెల 8నుంచి ప్రారంభించనున శివదీక్షకు సంబంధించి కరపత్రాలను శనివారం పట్టణ కేంద్రంలో శంకరానందస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం శంకర్, వీరమళ్ల దాసు, కారింగి రాములు, ముత్తు లింగం, వెంకటేశం, శ్రీనివాస్, సంతోష్, తదితరులు ఉన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

చౌటుప్పల్ : రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌లు, డైరీలను శనివారం పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జంగయ్య, రమేష్, శ్రీనివాస్, చంద్రమౌళి, ఉన్నారు.

ఖాళీగా ఉన్న ఆయాపోస్టులను భర్తీ చేయాలి

వలిగొండ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఆయాలు, అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఎలిమినేటి సందీప్ అన్నారు. శనివారం ఆయన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులతో కలిసి మండలంలోని ఎం తుర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో వేముల జ్యోతి బస్, విష్ణు, ఇమ్మానియల్, భాస్కర్,యోగి ఉన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గుండాల : తెలంగాణ ప్రభుత్వం చిన్న పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చాతగండ్ల నరేశ్ అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ అంగన్‌వాడీ–2 కేంద్రంలో పిల్లలకు కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ ముత్యం మహేశ్వరి, గ్రామ ఏఎన్‌ఎం నజ్మీరా, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

మొక్కలను సకాలంలో సిద్ధం చేయాలి

భువనగిరి : హరితహారానికి సకాలంలో మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీఓ గుత్తా నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తుక్కాపురం, గౌస్‌నగర్, బండసోమారం, చందుపట్ల గ్రామాలలో నర్సరీలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ నాయకుడి పరామర్శ

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్‌పార్టీ మండల నాయకుడు శంబాల వెంకటేశం తండ్రి లక్ష్మయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. మాజీఎమ్మెల్యే వేముల వీరేశం, బీజేపీ జిల్లా నాయకులు శేపూరి రవిందర్ మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జక్కా రాజిరెడ్డి గేదె శనివారం విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. సుమారు రూ.75 వేల విలువ చేసే గేదె మృతి చెందడం వల్ల ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దేవలమ్మనాగారం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ బ్రహ్మోత్సవాలు నేటి(ఆదివారం) నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు వరకాంతం జంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 2న ఉదయం 06గంటల నుంచి వైకుంఠద్వార దర్శనం ఉంటుందన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 13వ వార్డు రాంనగర్‌కాలనీలోని 171 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాన్ని శనివారం మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. ఇటీవల ఆ భూమిని సర్వే చేసి హద్దులు వేశారు. అయినప్పటికీ అక్రమంగా నిర్మాణం చేపట్టగా స్థానికులు రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

నవయువత సంఘం అధ్యక్షుడిగా మదన్‌గౌడ్

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురంలో శనివారం నిర్వహించిన నవయువత యువజన సంఘం ఎన్నికల్లో మాద మదన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపెల్లి ఆదర్శ్, ఉపాధ్యక్షులుగా బంధారపు నిఖిల్, రేపాక అజయ్, భాను ప్రకాష్, హరికృష్ణ, అజయ్, దినేష్, రాకేష్,శ్రీకాంత్, శివరెడ్డి, కార్యదర్శులుగా విఘ్నేష్, మధు, సాయి, శివ,మహేష్, చందు, చరణ్,సహాయ కార్యదర్శులుగా భరత్, మహేష్, రాజ శేఖర్,శరత్, సూర్య, రహకేశ్, బాలసాయి, విగ్నేష్, శివ, మధులను ఎన్నుకున్నారు.

బస్టాండ్ స్థలంలో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటు

- మున్సిపల్ సమావేశంలో తీర్మానం చేసిన పాలకవర్గం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని బస్టాండ్ స్థలంలో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని వినియోగించుకొని, ఆ స్థలానికి బదులు ఆర్టీసీకి జలాల్‌పురం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 80లోని ప్రభుత్వ స్థలాన్ని తిరిగి ఇచ్చేందుకు తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే పట్టణ ప్రగతి నిధుల నుంచి వార్డులలో రూ.20లక్షలతో అంతర్గత డ్రెయినేజీలు, రూ.8లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో మీడియన్ ప్లాంటేషన్‌తో పాటు రూ.5లక్షలతో డివైడర్‌కు ఇరువైపులా పెయింటింగ్ వేయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణురెడ్డి, కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, గుండు మధు, సామల మల్లారెడ్డి, భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, కుడికాల అఖిల బలరాం, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యులు జల్ది నర్సింహ, నుస్రత్‌షరీఫ్, సయ్యద్ అజ్గర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

అర్హులకు డబుల్ ఇళ్లు కేటాయించాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వైఎస్సార్‌టీపీ కార్యకర్తలు

ఆలేరు : నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను స్థానికంగా నివాసముంటున్న అర్హులైన వారిని గుర్తించి వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గ్యార రమేశ్ మాట్లాడారు. ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం తహసీల్దార్‌కు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి వాటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఆలేరులో నిర్మించిన 64 ఇళ్లకు లబ్ధిదారులను ప్రజల మధ్యనే లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ జానీమియా, ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి రాగ్లవిజయ్, మండల కార్యదర్శులు గొల్లపల్లి ప్రసాదు, గ్యార కుమారస్వామి, మండల అధ్యక్షులు జంగిటి పురుషోత్తం, యూత్ ప్రధానకార్యదర్శి కొంపల్లి సందీప్, నాయకులు శ్రీరాముల నవీన్, లక్ష్మి ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన కొర్న యేసోబుకు ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపల్లి వెంకన్న, మోత్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూరి మల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు మచ్చగిరి, అనిల్,సాయి, మొగులయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు రాఘవాపురంలో సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం అందజేశారు. మండల కేంద్రంలో బొంత మధుకు రూ. 60వేలు, ఆలేటి యాదయ్యకు రూ. 30వేలు, రాఘవాపురంలో మునుగోటి అంజయ్యకు రూ. 60వేల సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, నాయకులు కోరె భిక్షపతి, వెంకన్న, దొండ పురుషోత్తంరెడ్డి, ఎండీ అజీమొద్దీన్, బూడిద శేఖర్, పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామానికి చెందిన యసబోయిన కిష్టయ్యకు మంజూరైన రూ.36వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శనివారం బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన అయోధ్య, ముప్పిడి శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, పాక శ్రీశైలం, కిరణ్, మల్లయ్య, జహంగీర్, నర్సింహ్మ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) చెక్కులు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

మోత్కూరు : మోత్కూరు శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్, జేఈఈ ఎంసెట్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను శనివారం జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారిణి కాపర్తి కవిత, సైమన్ దంపతులు గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరికి శనివారం అందజేశారు. తమ పిల్లలు ఎంజిల్‌శిబా, జాన్సన్ సూచన మేరకు స్టడీ మెటీరియల్‌ను అందజేసినట్లు దాతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ వెలిమినేటి జహంగీర్, గ్రంథాలయ ఇన్‌ఛార్జి చిలకమర్రి బాబుచారి, డైరెక్టర్ దొంతోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

50శాతం రిజర్వేషన్లు కల్పించాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : చట్ట సభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి సబ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం మోత్కూరులోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. దేశ జనాభాలో 64శాతం ఉన్న బీసీలు అన్ని రాజకీయ పార్టీలు బీసీల జెండాలను మోయించుకుంటూ జిందాబాద్‌లు కొట్టించుకుంటున్నారే తప్ప రాజకీయంగా ఎదగనివ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటిన బీసీలు ఇంకా పేదరికం, ఆకలి, నిరుద్యోగం, నయవంచన, దోపిడీకి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బయ్యని పిచ్చయ్య, తండ సత్తయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, నర్సింహ్మ, రామచంద్రు, ఎడ్ల శ్రీనివాస్, మత్స్యగిరి, అంజయ్య, మైసయ్య, బుర్ర సంతోష్, అంజయ్య, రాజు పాల్గొన్నారు.